## అధ్యాయము 8

# జ్ఞానము మరియు విగ్రహములకు అర్పించిన బలి

కొరింథు సంఘము ఒక ప్రశ్న లేదా పలు ప్రశ్నలతో కూడిన ఒక లేఖను పౌలునకు వ్రాసినది (7:1). ఇందులో నైతికమైనవి మరియు వివాహమునకు సంబంధించినవి ప్రశ్నలు ఉన్నాయి. గ్రీకు-రోమన్ ఆచారాల నుండి యూదా మరియు క్రైస్తవ నైతికత్వమును వేరుపరచే ఆ గొప్ప విభజన యివ్వబడినది, గనుక కొరింథు సంఘము పోరాటములో ఉన్నదనుటలో ఆశ్చర్యము లేదు. మునుపు అన్యదేవతారాధకులైన వీరు వివాహము, భక్తి మరియు కుటుంబ జీవితము యొక్క పరిణామాలు మరియు భావనలకు తమ ఆలోచనలను సర్దుబాటు చేసుకొన వలసియున్నది. జీవన విధానములో గొప్ప మార్పు కొరకైన క్రీస్తునందలి విశ్వాసము మారుమనస్సునకు పిలుపునిచ్చింది. అన్యదేవతారాధికుల అనైతికత తమ్ముము తామే నాశనం చేసుకునేలాగున వారిని చేస్తుంది. మరియు దేవునికి అవమానవకరముగా ఉంటుంది. సంఘములో ఉన్న వారికి ఈ మునుపటి ఆచారాలు అనంగీకారమైనవి.

"వాటి విషయము" అనునది తనకు పంపబడిన ప్రశ్నలకు జవాబు యిచ్చుటలో పౌలు విధానము యిదే అయితే, కొరింథీలో ఉన్న సంఘము విగ్రహారాధనను మరియు అనైతికతను విడిచిపెట్టుటలో సహాయమును కోరుతుంది. 8:1 తరువాత, వెంటనే కన్పించేది 12:1లోని "వాటి విషయము" అనేది. 8 నుండి 11 అధ్యాయాల ద్వారా "విగ్రహములకు బలియిచ్చిన వాటి విషయము"ను (8:1, 4, 10) గూర్చిన ప్రాథమిక ఆలోచనయైయుంది. అయినప్పటికి, 11:2-34 లోనిది ఈ అంశామునకు ఎలా సరిపోతుందో చూడటము కష్టమే.

పురాతన ప్రపంచములో, జీవితములోని ప్రతి విషయము మతముతో ముడిపడి ఉంది. ఒక వ్యక్తి యొక్క వృత్తి, కుటుంబ జీవితము, ఖాళీ సమయము, సమాజ జోక్యము, మరియు రాజకీయము ఇవన్నీ మతముతో సంబంధము కలిగియున్నాయి. ఒక విగ్రహారాధికుడు క్రైస్తవుడిగా మారితే అతని అనుదిన జీవితముపై ఆ మార్పు యొక్క ప్రభావం ఉంటుంది. ఉదాహరణకు కలిసి భుజించుట అనేది పురాతన కాలంలో సామాజిక మరియు మత సంబంధ జీవిన విధానంలో ఒక ప్రాముఖ్యమైన భాగమైవుంది. నేడు కూడా కొంతమంది ప్రజలు అలాగే కలిసి భుజిస్తుంటారు. మొదటి శతాబ్దపు సంఘ

సభ్యులు వారి పాత విగ్రహారాధన అలవాట్ల విషయంలో పశ్చాత్యాపపడవలసియుంది. విగ్రహములకు బలి యిచ్చిన వాటిని కలసి భుజించాలని కొరింథులోని విశ్వాసులను పొరుగు వారు, స్నేహితులు మరియు కుటుంబము చేసే వత్తిళ్ళు బలమైనవి మరియు స్థిరమైనవిగా ఉన్నాయి.

అన్య దేవతలకు బలి యిచ్చిన వాటిని తినాలా వద్దా అన్న ప్రశ్నను ఎదుర్కొన్న ఆదిమ క్రైస్తవుల పోరాటమును నేడు చాలా మంది అర్థము చేసుకోలేక పోవుచున్నారు. అప్పుడే క్రొత్తగా తమ విగ్రహారాధన జీవితాలను విడిచిపెట్టిన ఈ సహోదరులు సహజ సిద్ధంగానే ఈ దేవతారాధన సందర్భాలను దాదాపు దిన దినము ఎదుర్కొన్నారు. పాఠకులు నేడు పౌలు మాటలు గ్రహించడానికి సహాయపడులాగున ఈ క్రింద నాలుగు విషయాలు చెప్పబడినవి. పౌలు కాలములోని సాంస్కృతిక మరియు మతపరమైన సందర్భాలు కొరింథులో ఎలా ఉన్నాయో మనము సంపూర్ణంగా గ్రహించడానికి అనుమతించులాగున అవి చెప్పబడినవి.

*వ్యాపార కూడికలో కలసి మాంసమును భుజించుట.* మొదట మనము ఒక పని వానిని, బహుశా, కంసాలినీ ఊహించుకుందాము. అతడు తన తండ్రి యొద్ద నుండి ఆ పని నేర్చుకొని ఎక్కువ కాలం పని కొరకు కొరింథు కంసాలి సభలో (గిల్డ్) జేరియుండవచ్చును. లాటీన్ భాష మాట్లాడే రోమన్లు దీనిని *కొల్లేజియమ్* (*collegium*) అని అంటారు. అతడు మరియు ఇతర కంసాలులు ఒక సమయములో సహవాసము కోసం ఒక చోట చేరి మార్కెట్కు సంబంధించిన లేదా ముడి సరుకుల రవాణ మరియు వారి వ్యాపారమునకు అనుకూలమైన అన్ని రకాలపై భవిత్వ విధానాల గురించి మాట్లాడుకొంటు వుండవచ్చును.

లోహ సంగ్రహణ దేవునికి (మెటలర్జీ దేవునికి) అంకితం చేసిన దేవాలయ హద్దుల్లోని భోజన శాలలో వారి సమావేశము జరిగివుండవచ్చును. ఈ దేవుడు గ్రీకులకు "హెపస్టస్, Hephaestus" గాను "రోమనులకు ఉల్కన్, Vulcan" గాను పరిచయము. ఆ సమావేశమునకు ప్రాధాన్యమిస్తూ ఒక మేకను లేదా పందిని ఆ దేవునికి సమర్పించవచ్చును. దాని క్రొవ్వు బలిపీఠము పై దహించబడుతుంది. మాంసము లేదా ఆ జంతువు సభకు ఆహారముగా యివ్వబడుతుంది. దేవుని అనుగ్రహము కొరకు ప్రార్థిస్తూ ఆచారాలను పాటించడముతో సభ ప్రారంభస్తుంది. కంసాలి దేవుని గురించి కొద్దిగా ఆలోచించాడు. అయితే అనుదిన పోషణకు అత్యద్భుతమైన సహాయకరముగా ఉంటుందని అనుకున్నాడు. తన వ్యాపారము వలన కలిగే బహుళ ప్రయోజనాలను గూర్చి అతడు ఎరిగియున్నాడు. అది సభ ద్వారా తెలుసుకున్నాడు. ఈ మధ్యనే ఆయన క్రైస్తవుడయ్యాడు. అతడు సభసభ్యత్వము కొరకు నూతనంగా కనుగొన్న విశ్వాసము యొక్క భావాలను క్రమబద్ధీకరించే పనిలో ఉన్నాడు. తాను ఏ సభకు చెందియున్నాడో, ఆ సభ "దైవత్వముతో సంబంధం కలిగియున్నది, తరుచుగా దేవాలయములో కూడుకొంటుంది. విగ్రహాలయాలలో బలి అర్పించినవాటిని తింటుంది"[1] గనుక ప్రశ్నలు తలెత్తుతాయి. అతడు సందిగ్ధములో వున్నాడు. ఆ సభ నుండి తనకు తాను ప్రక్కకు తొలగడం తీవ్రమైన సాంఘీక మరియు ఆర్థిక పరిణామాలను కలిగియుంటారు.

తెలివిగా, ఆ కంసాలి హెపెస్టలో (Hephaestus) ఏమి లేదని గుర్తించాడు. కాని

సంవత్సరాలుగా వున్న సాంస్కృతిక పరిస్థితులు అన్య దేవునితో సంబంధము కలిగివున్న ఆ పద్ధతులను తొలగించుకోవటానికి అతనికి చాలా కష్టమైంది. అతడు పౌలును అడిగిన ప్రశ్న ఇదే: అది మంచి వ్యాపారము అయినందు వలన, తండ్రియైన దేవుడు మరియు ప్రభువైన యేసుక్రీస్తునకు సామంతులు లేరని గుర్తించినప్పటి నుండి ఆ విగ్రహాలయము నందు విగ్రహానికి అర్పించినవాటిని అతడు తినగలడా? విగ్రహాములయందు మరి యితరమైన వాటియందు ఏమి లేదని అతడు తెలుసుకున్నాడు. అతడు తన స్నేహితులతో సంబంధము తెంచుకోవలసియున్నదా?

*సామాజిక కూడికలో బలిగా అర్పించినవాటిని తినుట.* రెండవది నలుబది సంవత్సరముల ప్రాయములో వున్న స్త్రీతో సంబంధము కలిగినది. ఆమె పిల్లలు ఇంకెంత మాత్రము ఆమెను హత్తుకొని వుండరు. గత కొన్ని సంవత్సరాలనుండి డిమీటర్ (Demeter) మరియు పౌరాణిక కుమార్తెన పెర్సెఫోన్ ప్రతిష్టంచబడిన దేవాయములో ఆమె కొరింథులో వున్న యితర స్త్రీలతో కలిసి అప్పుడప్పుడూ సమావేశమవుతుంది. వీరిద్దరు వ్యవసాయమునకు సంబంధించిన దేవతలు. స్త్రీల పట్ల సానుకూలంగా వుంటారని నమ్ముతారు. ఆ సమావేశాలు సామాజిక సందర్భాలుగా వుంటాయి. స్త్రీలు తమతో పాటు ఆహారము తెచ్చి, ఆచారబద్ధముగా దేవతకు దానిని సమర్పించి, చిన్న బొగ్గుమంటలపై దానిని స్థిరపరచి, తాము యింటిలో ఎదుర్కొనే యిబ్బందులో తమకు సహాయము చేయుమని డెమెటర్ను వేడుకుంటారు. అంతే కాకుండా యింటిలోని తమ పనులకు దూరంగా కొంత సమయము ఆనందముగా గడుపుతారు.

ఆ స్త్రీ ఇటీవల క్రీస్తును ఒప్పుకొని బాప్తిస్మమందు క్రీస్తును ధరించుకొనుట ద్వారా ఆయనకు విధేయులైనారు. స్నేహితురాండ్రతో ఆమె స్నేహము కంసాలి వలే యిది వరకటిలా లేదు. కాని నిస్సందేహముగా ఆమెకు కూడా అదే ప్రశ్నవుంది. ఆమె విగ్రహాలయమునకు వెళ్ళి తన క్రైస్తవ ఒప్పుకోలునకు రాజీపడకుండా విగ్రహర్పితమైన దానిలో పాలు పొందవచ్చునా? ఇప్పుడు ఆమె క్రైస్తవురాలు. విగ్రహములో ఏమి లేదని ఆమెకు యిప్పుడు తెలిసింది. ఇంకెంత మాత్రము ఆమె ఆ విగ్రహాలను పూజించటకు ఎందుకు కోరుకొనడము లేదో తన స్నేహితురాళ్ళకు ఎలా వివరించాలో అని ఆమె ఆశ్చర్యపడింది. క్రీస్తును ఒప్పుకోంటే తాను తన స్నేహితులకు జీవితాంతము వేరైపోవలసిందేనా అని ఆమె పౌలును అడగాలని అనుకొని యుండవచ్చును.

*గృహములో బలిగా అర్పించినవాటిని తినుట.* మూడవ విషయానికి వస్తే గృహములో బలి అర్పించినవాటిని తినాలని కోరుకునే కుటుంబమును గూర్చి పరిశీలించుదాము. క్రమభోజనములో మాంసము అనేది ఆ దినాలలో కొరింథులో అరుదుగా ఉండేది. కాని ప్రత్యేక సందార్బారాలలో ఒక కుటుంబము మాంసము మార్కెట్నుకు వెళ్ళి (μάκελλον, *makellon*; 10:25) ఎంతో కొంత కొనేది. సంతలోనికి అన్యదేవతల దేవాలయములోని మాంసము ఎక్కువగా సరాఫరా అవుతుంది. ఒక అన్యుడు దేవుని సహాయమును పొందాలనుకున్నప్పుడు ఒక మేకను, ఒక పందిని లేదా కనీసము ఒక ఎద్దునైన తెచ్చి దేవుని ఆలయమునకు ఒక బహుమానముగా తెస్తాడు. ఆజంతువు వధించబడి దాని క్రొవ్వు పదార్థమంతా బలిపీఠముపై దహించబడి మిగిలిన మాంసమును వ్యాపారులకు అమ్మబడుతుంది. వారు దానిని సంతలోనికి

తెస్తారు. కొరింథీయులు పౌలునకు వేసిన ప్రశ్న యిదే: అంతకు ముందే విగ్రహార్పితమైన మాంసమును క్రైస్తవులు తమ భోజన బల్లపై వడ్డించవచ్చునా?

*స్నేహితుల గృహములో బలిగా అర్పించినవాటి మాంసము తినుట.* నాలుగవ సందర్భము మూడవ దానిలా ఉంటుంది, కాని యిది యితర ప్రశ్నలను లేవనెత్తుతుంది. వేరొకరి యింటిలో తినుటకు సంబంధించిన యిది ఉంది. క్రైస్తవ వేతరులు, బహుశా కుటుంబ సభ్యులే కావచ్చు. తమతో భోజనము చేయమని క్రైస్తవులను ఆహ్వానిస్తే ఏమవుతుంది? క్రైస్తవులు ఆ ఆహ్వానాన్ని అంగీకరించి తమ బల్లపై వడ్డించిన మాంసము యింతకు ముందే అన్యదేవతకు అర్పించినదని తెలిసినప్పుడు అనుమానముతో అతడు దానిని తినగలడా? క్రైస్తవుల ప్రభావము మరియు దేవుని పట్ల వారి విశ్వాస్యత సమస్యగా కనబడుతుంది.

*సారాంశము.* విగ్రహములకు అర్పించిన మాంసమును తినుటను గూర్చిన ప్రశ్నలు - ప్రత్యేకముగా, విగ్రహాలయములలో మాంసమును (బలిగా అర్పించినవాటిని) తినుటను గూర్చిన ప్రశ్నలు - యుక్తిగలవి మరియు సున్నితంగా సూక్ష్మభేదంగలవి. అట్టి సందార్భాలలో పౌలు కేవలము “అవును” లేదా “కాదు,” “సరియైనది” లేదా “తప్పు” అని సమాధానాలు యివ్వలేదు. అయినా, క్రొత్త విశ్వాసులకు స్పష్టమైన సూచనలు అవసరమైయున్నాయి. దేవుడు ప్రత్యేకమైన ఆజ్ఞలు యివ్వని వాటి విషయములో ప్రేరేపింపబడిన అపొస్తలుడు సూచనలు లేదా సలహాలు యిచ్చాడు. అతడు జాగ్రత్తగా హేతుపై ఆధారపడి యిచ్చాడు. వాస్తవానికి, అతడు క్రైస్తవులందరికి విగ్రహారాధన విడిచిపెట్టమని హెచ్చరించాడు. విగ్రహాలయాలకు దూరంగా ఉండమని చెప్పడమే దాని అర్థము. క్రైస్తవులు అన్య దేవత ఆచారాలలో పాలు పొందుతారని తమ చుట్టు వున్న ప్రజలు ఊహించడానికి కూడా వారికి అవకాశము యివ్వకూడదు.

సంతలో కొనుగోలు విషయమునకు సంబంధించి, మాంసము ఎక్కడినుండి వచ్చింది అని అడగకుండా ఉండటమే తెలివైన విధానము. ఒక వేళ ఎవరైనా ఈ మాంసము విగ్రహాలకు బలి అర్పించినదని చెప్పిన యెడల దానిని తినుటకు తనకున్న స్వాతంత్ర్యమును దుర్వినియోగ పరచక విగ్రహారాధనను సమర్థించక ఒక మంచి నిర్ణయము క్రైస్తవుడు తీసుకోవాలి.

## జ్ఞానము vs. ప్రేమ (8:1-3)

**1విగ్రహములకు బలిగా అర్పించిన వాటి విషయము:– మనమందరము జ్ఞానముగలవారమని యెదుగుదుము. జ్ఞానము ఉప్పొంగజేయును గాని ప్రేమ క్షేమాభివృద్ధి కలుగజేయును. 2ఒకడు తనకేమైనను తెలియుననుకొని యుంటే, తాను తెలిసికొనవలసినట్టు ఇంకను ఏమియు తెలిసికొనినవాడు కాదు. 3ఒకడు దేవుని ప్రేమించి యెడల అతడు దేవునికి ఎరుకైనవాడే.**

**వచనము 1. విగ్రహములకు బలిగా అర్పించిన వాటి విషయము** అని చెప్పిన తరువాత అపొస్తలుడు విగ్రహముకు బలిగా అర్పించిన మాంసమును గురించి

సున్నితంగా మందలిస్తూ తన ప్రారంభ పలుకులు చెప్పినాడు. ఇది వారు వేసిన ప్రశ్నలకు అడిగిన ప్రశ్నలకు కారణంగా కాదు కానీ వారి వెనుక ఉన్న వైఖరి కారణంగా మాత్రమే. వివాదము జ్ఞానముపై దృష్టిసారించింది. విగ్రహాలయములలో విగ్రహాలకు బలిగా అర్పించిన మాంసమును తినువారు తమ జ్ఞానమే తమ ప్రవర్తనను సమర్థిస్తుందని నమ్ముతారు. దేవాలయ ప్రాంగణములలో[2] బహిరంగ భోజన శాలలు అందుబాటులో ఉండేవి. ఈ విందులలో పాల్గొనే క్రైస్తవులు అక్కడ కూర్చొని భుజించే విగ్రహారాధికులకు పూర్తిగా భిన్నంగా కన్పించేవారు. విగ్రహాలు అర్థరహితమని వారు ఎరిగియున్నందువలన, అసలు దైవత్వమే లేని వీటికి అర్పించబడిన మాంసమును తినుట వలన తమకెలాంటి కీడు కలుగదని వారు గ్రహించినారు.

పౌలు అంగీకరించలేదు. **మనమందరము జ్ఞానముగల వారమని యెరుగుదుము** అని వ్రాసాడు. అతడు చెప్పచున్న "జ్ఞానము" లౌకిక జ్ఞానమునకు చెందినది. ఇంతకు ముందు అతడు 1:21 మరియు 2:1-13లో చెప్పిన జ్ఞానమునుకు విరుద్ధమైనది. కొరింథీయులు తమకుతాము చెప్పుకొనే "జ్ఞానము" మరియు "తెలివి" ని గూర్చి పౌలు అది "గర్వము"తో కూడిన దుర్బుద్ధికి నడిపిస్తుంది అని చెప్పాడు (4:18, 19 చూడుము). φυσιόω (*phusioō*, ఘగర్వించేలాఘ చేసేది, అక్షరార్థముగా ఘఉప్పొంగుజేయునుఘ) అనే క్రియా పదము క్రొత్త నిబంధనలో ఏడు సార్లు కనిపించగా, ఆరు సార్లు 1 కొరింథీయులకు వ్రాసిన పత్రికలో ఉన్నాయి. పౌలు గద్దించిన జ్ఞానమును కొందరు విగ్రహారాధన సంబంధమైన ఆచారాలను కొనసాగించడానికి సమర్థించారు.[3]

**జ్ఞానము ఉప్పొంగజేయును గాని ప్రేమ క్షేమాభివృద్ధి కలుగజేయును** అని అపొస్తలుని పరిశీలనను బట్టి కొరింథీయులు ప్రేమను నిర్లక్ష్యము చేసి జ్ఞానములో పాండిత్యము సంపాదించుటకు తమ్మును తాము సమర్పించుకున్నట్లు సూచిస్తుంది. ప్రేమ మరియు జ్ఞానము ఈ రెండిటి మధ్య సంబంధము అపొస్తలుని హెచ్చరికలకు పునాది విషయములైనాయి. ఏది ఏమైనప్పటికీ చర్చ అంతటి యందు యేసును తమకు క్రీస్తుగా ఉండాలని ఒప్పుకొనినవారందరికి విగ్రహారాధన ఏ రూపంలో ఉన్నా అది సహింపరానిదేనని అతడు పునరుద్ఘాటించినాడు. డేవిడ్ ఇ. గార్లండ్ చెప్పినట్లుగా, "క్రైస్తవులు ఇంకెంత మాత్రము విగ్రహాలయములో ఆరాధించరు, విగ్రహ సంబంధమైన పండుగలలో పాల్గొనరు, లేదా విగ్రహ సంబంధమైన విందులలో భోజనం చేయరు. ఇదే పౌలు పూర్తిగా ఆశించిన విషయమని స్పష్టమవుతుంది."[4]

విగ్రహాలతో రాజీపడే వారిని పౌలు గట్టిగా గద్దించినాడు. విగ్రహాలకు అర్పించబడిన ఆహారమును తినుట వలన తాము పాపము చేయలేమనే జ్ఞానములో తాము బలవంతులమని క్రైస్తవులు ఊహించుకోవడాన్ని పౌలు మెచ్చుకోలేదు. బలవంతులైన క్రైస్తవులు మరియు బలహీనులైన క్రైస్తవులకు మధ్య గల భిన్నాభిప్రాయాలను పౌలు పరిష్కరించలేదు. విగ్రహారాధనను విడిచి పెట్టాలని అతడు ప్రతి ఒక్కరికి బుద్ధి చెప్పుచున్నాడు.

8:7-13లో అపొస్తలుడు బలహీన క్రైస్తవులను గూర్చి పేర్కొన్నప్పుడు, విగ్రహాలయాలలో విగ్రహాలకు బలిగా అర్పించబడిన వాటి మాంసమును తినే తోటి క్రైస్తవులును చూస్తే భయానికి గురయ్యే వారి విశ్వాసమును అతడు గ్రహించినాడు. పౌలు

అంత శ్రద్ధవహించుటకు (8:11 చూడుము) *ఆ నేరమే అవకాశము యిచ్చింది. ఈ సందర్భములో ఎవరినీ "బలవంతుడని" అతడు పిలువలేదు మరియు విగ్రహాలయములో భోజనం చేయడానికి అనుమతించలేదు.*

పౌలు యొక్క చర్చ విశదము కాగా, అతని శ్రద్ధ యొక్క ప్రత్యేక స్వభావము మరింత స్పష్టమైనది. ఒక విగ్రహానికి అర్పింపబడిన మాంసం తిన్న వారిపై ఎలాటి దయ్యపు ప్రభావము ఉందని **విగ్రహములకు అర్పించినవాటిని తినే విషయములో** అతని అభ్యంతరము చెప్పడములేదు (10:19, 20). ఉదాహరణకు, అట్టి ఆహారమునకు రహస్యముగా భుజించదలచితే ఎవరు దానిని చూడనంత వరకు అది అంగీకారమే (10:27). మాంసమును భుజించే విషయములో ముఖ్యంగా "విగ్రహాలకు అర్పించబడిన" మాంసమును భుజించుట విషయములో పౌలుకు ఆందోళన లేదు. దేవాలయములో దేవునికి అర్పించబడిన ఆహారము భుజించుటను గూర్చి పౌలు కొరింథీయులను గద్దించినాడు (8:10). విగ్రహానికి అర్పించబడిన ఆహారమును విగ్రహాలయములో భుజిస్తే అది ఖచ్చితంగా విగ్రహారాధనయే. జ్ఞానము కొరకు విశ్వాసులు చేసే విన్నపంతో సంబంధములేకుండా అది విగ్రహారాధనయే.

ఒక క్రైస్తవుడు అన్య దేవతలను నిరాకరిస్తాడు మరియు తాను తిన్న ఆహారమును "విగ్రహాలకు అర్పించినది" (εἰδωλόθυτον, *eidōlothuton*) అని తిరస్కారముతో పేరు పెడతారు. అయినప్పటికి ఒక దేవునికి ప్రతిష్టించిన ఆలయములో క్రైస్తవుడు ఉంటే బలి యిచ్చిన ఆహారమును తింటుంటే విగ్రహారాధనలో అతడు పాలు పొందినట్లే. ఈ ప్రవర్తన విగ్రహారాధికుల ప్రవర్తనవలే ఉంటుంది. జ్ఞానమును బట్టి ఎలాంటి వ్యత్యాసము కనబడలేదు (8:11 చూడుము). పౌలుకు సంబంధించినంతవరకు, క్షేమాభివృద్ధిని కలిగించే ప్రేమ ఎట్టి పరిస్థితుల్లోను ఒక క్రైస్తవుడు విగ్రహాలయాలలో విగ్రహాలకు బలిగా అర్పించినబడినవాటిని తినటానికి ఎంత మాత్రము అనుమతించదు (8:10).

**వచనము 2.** విగ్రహాలయలలో తరుచుగా కన్పించే కొరింథీయులను సరిదిద్దుతూ, తమ జ్ఞానము యొక్క పరిమితులను గుర్తెరిగిన వారే నిజమైన జ్ఞానవంతులని పౌలు చెబుతున్నాడు. అతడు యింతకు ముందే చీలికకు అహంకారపు జ్ఞానమే మూలమని చెప్పాడు (2; 3 అద్యాయాలు). విగ్రహారాధనతో రాజీపడేవారు తమకు జ్ఞానము కలదని చెప్పకుంటే ఆ జ్ఞానము ముందుగా చెప్పబడిన జ్ఞానమునకు చెందినదే. అలాంటి తెలివి మరియు జ్ఞాన హృదయాలలో అహంకారము ఉంటుంది. ఇంతకు ముందే అపొస్తలుడు తన మాటలు "మనుష్యజ్ఞానము నేర్పుమాటలు" కావని చెప్పాడు (2:13; 1:26-31 చూడుము). జ్ఞానము విషయములో తమ్మును తాము ఎక్కువగా ఊహించుకొనే కొరింథీయులకు **ఒకడు తనకేమైనను తెలియుననుకొని యుంటే, తాను తెలిసికొనవలసినట్టు ఇంకను ఏమియు తెలిసికొనినవాడు కాడు** అని పౌలు చెప్పాడు. పౌలుకు గల అపొస్తలత్వ జ్ఞానము తమ యొక్క జ్ఞానము కంటె భిన్నమైనదని వారు అంగీకరించాలి.

ఇతరులను పట్టించకొనకుండ తన జ్ఞానమును ఒక సాకుగా ఉపయోగించుకొనువాడు గర్విష్టి మరియు ఆత్మీయ అమాయకుడు. "[తాము] తెలిసికొనవలసినట్లుగా [తెలిసు] కొను క్రైస్తవులు," సహజంగానే, మానవ జ్ఞానము

నిర్దిష్టమైనది కాదని గుర్తిస్తారు. దేవుని ఆదిపత్యమే పరిపూర్ణ జ్ఞానము. మనము తెలుసుకోవలసిన ఏకైక సత్యము దేవుడు చెప్పినదే. 19వ శతాబ్ధమునకు చెందిన బ్రిటిష్ రచయిత (William Cowper) విలియం కౌపరు ఇలాగు చెప్పాడు, "తాను ఎక్కువగా తెసుకున్నందుకు జ్ఞానము గర్వస్తుంది. తనకేమీ తెలియదని దీనముగా వివేకం ఉంటుంది."[5] జ్ఞానము మనస్తత్వ శాస్త్రము వంటిది. అది అప్పుడప్పుడు రోగం పాలై నయం కావాలసి యుంటుంది.[6]

**వచనము 3. దేవుని ప్రేమించే** విశ్వాసి, తనకు తెలిసిన జ్ఞానము బట్టి అతిశయించువాడు కాదు, దేవునికి ఎరుకైనవాడు. NASBచే స్వీకరించిన పఠనం సరియైనదైతే, దేవుడు విధేయుడైన విశ్వాసిని తెలిసికొనటానికి ప్రేమించిట్లుగా దేవుని తెలుసుకొనుటకు అంత అధికముగా అతడు ప్రేమించలేడు. క్రైస్తవునిలో ఆచరణాత్మక ప్రేమ దేవునిపట్ల అతనికున్న ప్రేమకు రుజువు. ఆత్మ చేత నడిపించబడిన అపొస్తలుడు మానవ జీవిత లక్ష్యం గురించి అర్థం చేసుకున్నట్లుగా ఒక వ్యక్తికి ఘనతను, లాభమును సంపాదించే జ్ఞానమును పొందుకొనుటయే మానవ జీవిత లక్ష్యము కాదు. అలా కాకుండా, తన ప్రజలకు జీవమునిచ్చి వారిని తన సొత్తు అని చెబుతున్న దేవునికే అది తెలిసియుంది.

దేవుడు (τὸν θεόν, *ton theon*) మరియు ఆయన ద్వారా (ὑπ' αὐτοῦ, *hup' autou*) అను పదాలను వాక్య భాగమునుండి తొలగించినప్పుడు పై వ్యాఖ్యానమునకు ప్రత్యామ్నాయం యివ్వబడింది. అది ఒక మహ ఘనత గల మరియు తొలి కొరింథు ప్రతి మరియు చివరి రెండవ శతాబ్ధమునకు చెంది అలెగ్జాండ్రియన్ పండితుడైన క్లెమెంట్చే వ్రాయబడిన పఠనములోనిదిగా ఉన్నది. ఈ పదాల తొలగింపు పౌలు చెప్పిన హేతువంతటిని స్థిరముగా ఉంచుతుంది. పదాలను తొలగించి, మరియు ἔγνωσται (*egnōstai*, "అతడు ఎరుగును") అనే సహజవాచకమును తీసుకోడం ఈ అనువాదమును యిస్తుంది: "ఎవరైనా ప్రేమించినయెడల, ఇతడు నిజముగా ఎరిగినవాడే." కర్మార్థ వాక్యములో ఇలా అర్థము చేసుకుంటాము, "ఎవరైనా ప్రేమించినయెడల, ఇతడు నిజముగా ఎరుకైనవాడు." ఈ పఠనం ఆకర్షణీయంగా ఉంది; ఏదిఏమైనప్పటికి చేతి వ్రాత ప్రతి ఆధారము సుదీర్ఘ పఠనంకు అనుకూలంగా ఉంటుంది. ఇవ్వబడిన పఠనము ఉత్తమ అంగీకారమునకు యిది అనిశ్చయమైనది ఎందుకనగా ఇది ఒక నూతన తలంపును యిస్తుంది.

## దేవుడు vs. విగ్రహాలు (8:4-6)

**4కాబట్టి విగ్రహములకు బలిగా అర్పించినవాటిని తినుట విషయము:లోకమందు**
**విగ్రహము వట్టిదనియు, ఒక్కడే దేవుడు తప్ప వేరొక దేవుడు లేడనియు ఎరుగుదుము.**
**5దేవతలన బడినవారును ప్రభువులన బడినవారును అనేకులున్నారు.**
**6ఆకాశమందైనను భూమిమీదనైనను దేవతలనబడినవి యున్నను, మనకు ఒక్కడే**
**దేవుడున్నాడు. ఆయన తండ్రి; ఆయననుండి సమస్తమును కలిగెను; ఆయన**
**నిమిత్తము మనమున్నాము. మరియు మనకు ప్రభువు ఒక్కడే; ఆయన యేసుక్రీస్తు;**

**ఆయనద్వారా సమస్తమును కలిగెను; మనము ఆయనద్వారా కలిగినవారము.**

**వచనము 4.** జ్ఞానము మరియు ప్రేమ యొక్క అవినాభావ సంబంధంను ఆలోచించుటకు కొరింథీయులను సవాలు చేయుట ద్వారా పౌలు చర్చకు పునాది వేసాడు. ఆ తరువాత చర్చించబడవలసిన విషయం వైపు తిరిగాడు: అదేమనగా విగ్రహాలయందు విగ్రహాలకు బలియిచ్చిన మాంసమును తినుట. ఈ **ఆహారమును విగ్రహములకు బలియిచ్చిన** దానిగా అతడు చెప్పాడు (*eidōlothuton*), కాని ఒక అన్యదేవతా భక్తుడు యిది దైవార్పితము (ἱερόθυτον, *hierothuton*)[7] అంటాడు. ఒక అన్యుడు పౌలు కారణమును అర్థము చేసికొని బాధపడతాడు. బహుశా అది దైవం కాదంటే కోపపడవచ్చుకూడా. అన్యదేవతాలయములో వధించబడిన జంతువు దాని మాంసమును పవిత్రపరచలేదు అని అపొస్తలునికి తెలుసు. ఒక మంచి యూదుడు లేదా క్రైస్తవుడు మాత్రమే విగ్రహాలు, "విగ్రహాలకు అర్పించబడినవి," విగ్రహాలయాలు మరియు విగ్రహపూజల గూర్చి తిరస్కారముగా మాట్లాడగలడు.

కొరింథీ క్రైస్తవుడు చెప్పుకొనే జ్ఞానమును పౌలు పంచుకున్నాడు. ఒక అన్యదేవునికి ఒక జంతువు బలియివ్వబడినపుడు, అది దేనికీ అర్పించబడదు. దేవుడు (god) అనేది అన్యలలో నుండి పుట్టిన ఊహాకల్పితం, ఒక విగ్రహారాధికుని ఆత్మీయ అజ్ఞానమునకు గుర్తు. అట్టి దేవుళ్ళు (gods) **లోకములో** లేనేలేరు అని పౌలు గట్టిగా చెప్పాడు. విగ్రహాలను పూజించే వారిలో ఉండి పనిచేసే వాయుమండల సంబంధమైన అదృశ్య శక్తులను మరియు దయ్యాల శక్తులను అతడు తెలియజేసాడు (10:20; కొలొస్స. 1:16 చూడుము). ఏదిఏమైనప్పటికీ వీటికి లోకములో స్వేచ్ఛగా ఉనికిలో ఉండలేవు. అవి భ్రష్ట మనస్సులో నుండి పుట్టినవి.

అన్యదేవుళ్ళు ఉనికిలో లేనివారు. ఒకే ఒక దేవుడు నిరంతరం ఉండువాడు. యూదా మతమునుకు షేతు పునాది. "ఇశ్రాయేలూ వినుము. మన దేవుడైన యెహోవా అద్వితీయాడగు యెహోవా" (ద్వితీ. 6:4). "వారి విగ్రహములు వెండి బంగారువి, అవి మనుష్యుల చేత పనులు" అని కీర్తనాకారుడు వ్యత్యాసమును చూపుతు "మా దేవుడు ఆకాశమందున్నాడు. తనకిష్టము వచ్చినట్లుగా సమస్తమును ఆయన చేయుచున్నాడు" (కీర్త. 115:3, 4) అని చెప్పాడు. జోసిఫస్ ఈలాగు వ్రాసాడు,

> అన్ని పదార్థాలు, అవి ఎంత ఖరీదు అయినప్పటికీ ఆయన రూపము చేయుటకు అవి పనికి రావు. అన్ని కళలు ఆయనను ఆయనలా చూపించడానికి సరిపోవు. ఆయనకు పోలినదానిని మనము చూడలేము లేదా ఆలోచించలేము, ఆయన యొక్క ప్రతిబింబాన్ని చేయాటానికి భక్తి సమ్మతిస్తుందని చెప్పలేము.[8]

**వచనము 5. దేవతలన బడినవారు** మోసగాళ్ళచే కనుగొనబడినవారే. అన్యులు, తమ అజ్ఞానముతో కొందరిని **ఆకాశమందు** కొందరిని **భూమిపై** ఉంచారు. వారు ప్రతి మూలలో పొంచియున్నట్లు కనపడుతుంది. హర్మెస్ కొరకు కట్టిన స్థలాలతో క్రాస్ రోడ్డు గుర్తించబడినవి. ప్రతి వృక్ష తోటలో, ప్రతి ఊట, మరియు ప్రతి యింటిలో ప్రతి ఇంటికి దాని వనదేవతలు, జలకన్యలు, ఆత్మలు మరియు దెయ్యాలతో వున్నాయి. గ్రీకు

పురాణము ఒలింపిక్ దేవుళ్ళను పర్వతాలపై లేదా ఆకాశములో ఉంచాయి. కనీసము కొరింథీ క్రైస్తవులలో కొందరైన ఈ గ్రీకు దేవతల దైవత్వపు ఆలోచనకు అలవాటు పడి ఉంటారు. గ్రీకు-రోమను సాంస్కృతి నుండి **అనేక మంది దేవుళ్ళు ప్రభువులను వారు ఆరాధించినారు** గనుక ఆ గతము నుండి వారిని మళ్ళించడం కష్టము.

**వచనము 6.** విగ్రహాలయములందు విగ్రహాలకు అర్పించబడిన మాంసమును తిను విషయమును గూర్చి క్రైస్తవులు ఎలాంటి ముగింపునకు వచ్చినప్పటికీ, వారు దేవుని యొక్క ముఖ్యమైన ఏకత్వం యొక్క వెలుగులో వారి ప్రవర్తన విశ్లేషించడం అవసరం, విగ్రహాల శూన్యత, మరియు విగ్రహారాధకులు వారి స్వీయ-సృష్టి దేవుళ్ళకు సేవ చేస్తున్న ఉత్సాహమును వారు పరిశీలన చేసుకోవాల్సి ఉంది. విగ్రహాలను పూజించే వారికి భిన్నంగా క్రైస్తవులు ఒకే దేవున్ని **తండ్రిగా ఎరిగియున్నారు**. యేసుక్రీస్తు యొక్క తండ్రియైన దేవుడు ప్రాచీన ప్రపంచములో దైవత్వమును గురించి కన్పించే వాటన్నింటికి సృష్టికర్తయై యున్నాడని పౌలు సవాలు విసురుతూ చెప్పాడు. దేవుని ఏకత్వమును గురించిన నిర్ధారణ యూదులకు మరియు క్రైస్తవులకు ఆధారమైన పునరావృత మవుతుంది (8:4 చూడుము). సమస్త జీవము ఆయన నుండియే కలిగినది. ఆయనచే కాపాడబడుతుంది. **ఆయనద్వారా సమస్తమును కలిగెను; మనము ఆయనద్వారా కలిగినవారము.**

దేవుడు సృష్టికర్త అనేది బైబిలు ఆలోచనలో అత్యంత ప్రాముఖ్యమైనది. కానీ తార్కికము దేవుని వ్యక్తిత్వాన్ని సృష్టికర్తగా చేస్తాడని కోరుకోదు. పూర్వీకులు దేవుళ్ళు విశ్వము నుండి పుట్టుకొచ్చినట్లు గమనించారు. అంతే తప్ప వారు దాని సృష్టికర్తలు కారు అని అనుకొన్నారు. ప్రాచీన అక్కాడియన్ సృష్టి పురాణమైన ఎనుమ ఎలిష్ (*Enuma Elish*) ("ఉన్నతములో ఉన్నప్పుడు" అని అర్థము) యొక్క ప్రారంభ పలుకులు ఆదిమ సృష్టిలోని బంకమన్నులో నుండి దేవుళ్ళు వచ్చారని చెబుతుంది. మానవజాతి యొక్క తల్లిదండ్రులకు సుదూరంగా తమను పూజించటానికే ఈ దేవుళ్ళు మనుష్యులను సృష్టించుకున్నారని నమ్మారు. అక్కాడియన్ పురాణంలోని దేవుళ్ళు చపల చిత్తులు మరియు మానవ బాధలకు పూర్తిగా భిన్నమైనవారు.[9] యేసుక్రీస్తు తండ్రియైన దేవుడు ఒక్కడే, ఆయనే సమస్తమునకు సృష్టికర్త అనే పౌలు ఉపదేశము ప్రాచీన ప్రపంచములోని దైవత్వమును గురించిన సవాలు చేసింది.

పౌలు దృక్పథములో విగ్రహాలు మానవ ఊహలలో నుండి పుట్టినవి. అవి గర్వము మరియు అజ్ఞానములో నుండి వచ్చినవి. ఇశ్రాయేలు యొక్క దేవుని జ్ఞానమునకు దేవుడు తన్నుతాను బయలుపరచుకొనుట మూలముగా ఉంది. దేశాల దేవుళ్ళతో తండ్రియైన దేవుడు పోల్చదగినవాడు కాదు. పక్షపాతం లేని దేవుడిగా ఆయన ఇశ్రాయేలీయుల వలె అన్యుల కూడా ప్రేమించాడు (అపొ. 10:34; రోమా. 2:11). దేవుడు సమస్త జీవులను పోషించి సంరక్షించుచున్నాడు. **మనము ఆయన కొరకు** మరియు "ఆయన ద్వారానే" ఉన్నాము.

దేవుని ఏకత్వ విషయంలో రాజీపడకుండా, పౌలు **ప్రభువు ఒక్కడే, యేసుక్రీస్తు,** వద్దకు దృష్టిని మరల్చుతున్నాడు. **యేసుక్రీస్తును** ప్రభువునిగా చెప్పుట ఏ విధముగాను దేవుని ఏకత్వమును దారి మళ్ళించదు. సమస్తమునకు దేవుడే మూలము, కానీ

"ఎవని వలన సమస్తమును కలుగినవో" ఆ యేసుక్రీస్తును గూర్చి చెప్పడం కూడా ఖచ్చితంగానే ఉంటుంది. తండ్రి గురించి చెప్పబడినది కుమారుని గురించి కూడా చెప్పవచ్చు. మానవ జాతి దేవుని కొరకు ఉన్నది అని ఖచ్చితంగా చెప్పినందు వలన, "మనము క్రీస్తు ద్వారా ఉనికి" కలిగియున్నాము అని చెప్పడము కూడా నిజమే. క్రొత్త నిబంధన "త్రిత్వము" అను మాటను ఉపయోగించకపోయినప్పటికీ, కొందరు ఆ భావన అవసరము అంటారు. క్రొత్తనిబంధన స్తుతి చెల్లించుట దేవునికి మాత్రమే పాత్రమైనదిగా ఎంచకుండా క్రీస్తుకు కూడ సంపూర్ణ స్తుతిని ఆపాదిస్తుంది. ఆదినుండి యేసు దేవుడే (యోహాను 1:1). ఆయనలో దైవత్వము యొక్క సంపూర్ణత ఉంది (కొలొస్స. 2:9).

పౌలు దేవుని క్రీస్తును గూర్చి అలంకారిక వర్ణనను యిస్తున్నాడు. ఆయన జ్ఞానములో మూర్తీభవించినవాడు. ఈ అలంకారము కొలొస్స. 1:15-17లో చాలా తేటగా కన్పిస్తుంది. యేసుని గూర్చి పౌలు యిచ్చిన వర్ణన పాతనిబంధనలోని, ప్రత్యేకంగా, సామెతలు లోని జ్ఞానరూపముపై ఆధారపడాలన్నట్లుగా కన్పిస్తుంది. వ్యాఖ్యానకర్తలు ఈ వ్యక్తిని "స్త్రీ జ్ఞానముగా"[10] చెప్పచున్నారు. యేసును గూర్చి ఛాయా రూపముగా ముందుగానే చెప్పబడిన మాటలు, జ్ఞానము ప్రకటిస్తుంది, "పూర్వకాలమందు తన సృష్టారాంభమున తన కార్యములలో ప్రథమమైన దానిగా యెహోవా నన్ను కలుగజేసెను. అనాది కాలము మొదలుకొని మొదట భూమి ఉత్పత్తియైన కాలమునకు పూర్వము నేను సృజింపబడితిని" (సామెతలు 8:22, 23). పౌలు ఈ జ్ఞానమునకు గల లక్షణాలను నజరేయుడైన యేసు అను వ్యక్తికి వర్తింపజేస్తూ ఇలా వ్రాసాడు, "ఆయన అదృశ్య దేవుని స్వరూపియై సర్వసృష్టికి ఆదిసంభూతుడై యున్నాడు. సర్వమును ఆయన యందు సృజింపబడెను" (కొలొస్స. 1:15, 16). జ్ఞానము వలె యేసు ఆది నుండి ఉన్నావాడు. జ్ఞానము వలే సృష్టి ఆయన ద్వారానే కలుగజేయబడింది.

పౌలు తన పత్రికను అందుకున్న వారితో ప్రత్యేక జ్ఞానమును పంచుకొనుట వలన 8:1లో తాను చెప్పిన విషయం క్రింది గీత గీసాడు. విగ్రహాలను పూజించడం ఎంత అజ్ఞానమో మరియు ఎంత నిరర్థకమో వారు గ్రహించాలన్నాడు. విగ్రహాలకు అర్పించిన దానిని తినడం విగ్రహాలయాలలో చెందిన ఆచార వ్యవహారాలలో పాలు పొందడమే అవుతుంది అనేది సత్యము (8:10), విగ్రహాలలో ఏమి లేదని తెలుసుకున్నవారికి ఏమి జరగదు. అయితే క్రైస్తవులు ఒంటరిగా జీవించరు. ప్రతి ఒక్కరు విశ్వాస సమాజమునకు తోడ్పడుదురు అని అపొస్తలుడు చెప్పాడు. ఆ తరువాత అతడు "మనము "ఒకరినొకరము ప్రత్యేకము అవయువములై యున్నాము" (రోమా. 12:5). పౌలు బోధల నుండి క్రైస్తవులు నేడు నేర్చుకొనవలసి యున్నది. పాపక్షమాపణలో పాలుపొందడం మరియు నిత్యజీవమును గూర్చిన నిరీక్షణను పంచుకొనడం ఒకని హృదయములోనికి యేసు ప్రభువును అనుమతించడం కంటె ఎక్కువ అని అర్థము. ఈ మేలులు ఒక సమాజంలో నివసించే బాధ్యతలతో వస్తాయి. ప్రతి అవయువము యొక్క ప్రవర్తనా ఫలితం శరీరం మొత్తం మీద ప్రభావము చూపుతుంది.

## జ్ఞానము, దాని పరిమితులు (8:7-13)

పౌలు ఇది వరకే ఆ జ్ఞానమును నొక్కి చెప్పాడు. అది ముఖ్యమైన ఆలోచన కావచ్చుగాని, ప్రేమను అధిగమించదు (8:1). జ్ఞానము పై ఆధారపడడం ప్రేమను ఎలా కప్పిపుచ్చునో వివరించుటకు అది అతనికి ఉండిపోయింది. విగ్రహములకు అర్పించిన మాంసమును తినుటను సమర్థించుటకు జ్ఞానముపై ఆధారపడిన క్రైసవులు సహోదర ప్రేమను తగులబడిగా పెట్టుకోవాలి. ఒక క్రైస్తవునిగా, స్వభావమును బట్టి, అది సమాజ విషయముగా దానిని అతడు గద్దించినాడు. ఒంటరిగా, ఒక్కొక్కటిగా కొనసాగే క్రైస్తవ్యము క్రొత్తనిబంధనకు తెలియదు.

క్రైస్తవ సమాజములోని ఇతర విశ్వాసులతో పాలు పంపులు లేకుండా ఏ ఒక్కరు "క్రీస్తునందు" లేరు. క్రీస్తు శిష్యులు సామూహికంగా ఆయన శరీరము, సంఘమునై యున్నారు. (ఎఫెసీ. 1:22, 23). సంఘములో కాకుండా వేరుగా ఉండే వ్యక్తిగత విశ్వాసి చెట్టు నుండి వేరైపోయిన కొమ్మ వంటివాడు (యోహాను 15:1-6). అది ఏమాత్రము ఫలించదు. కాబట్టి ఒక విశ్వాసి విగ్రహాలయమందు కూర్చున్నప్పుడు, అతని జ్ఞానము లేదా కొరత మాత్రమే పరిగణించబడుతుంది. వ్యక్తిగతముగా ఒక విశ్వాసి చేయు దానిని సంఘము మూల్యనిర్ధారణచేయును. ఒక విశ్వాసి ప్రవర్తన ఫలం కేవలము ఒక వ్యక్తికి మరియు ఆ ప్రభువునకు మధ్య మాత్రమే ఉండదు. క్రైస్తవుని పనులు శరీరముపై మొత్తముగా ప్రభావము చూపుతాయి.

విగ్రహాలయములో విగ్రహములకు అర్పించబడిన మాంసమును తినుట గూర్చిన సంఘములో కొందరిని అపొస్తులుడు మందలించినాడు. ఎందుకనగా అలా చేయడం ద్వారా దెయ్యముల బల్లలో పాలు పొందుచున్నాడు (10:14-21 చూడుము). చుట్టూ ఉన్న విగ్రహారాధికుల ఫలితంగా వారు విగ్రహారాధికులైరని ఇశ్రాయేలీయుల సుదీర్ఘ అనుభవము మనకు ధ్రువీకరిస్తుంది. విగ్రహారాధనతో సంఘము యుక్తిగా రాజీపడటానికి ఎంత మాత్రము అవకాశము లేదు. విగ్రహారాధికులతో కలిసి భుజించడము, గతములో ఇశ్రాయేలీయులను ఏ మార్గములో నడిపించిందో యిప్పుడు కూడా సహోదరులను అదే మార్గంలో నడిపిస్తుంది. దేవునితోను మరియు తోటి విశ్వాసులతో గల వారి సంబంధ విషయాలలో ప్రేమ వారిని నడిపించాలి. అన్య దేవుళ్ళ ఆచార వ్యవహారాలలో పాలు పొందడమును ఏ విధమైన జ్ఞానము సమర్థించలేదనే విషయాన్ని కొరింథీయులు గుర్తించాలని పౌలు కోరినాడు. క్రీస్తు చేత రక్షించబడినవారు అంగీకరించలేని ప్రవర్తన ఇది.

## బలహీన సహోదరుల మనస్సాక్షి (8:7, 8)

1 కొరింథీలో. విగ్రహములను దెయ్యములకు ప్రతినిధులుగా అపొస్తలుడు వివరించాడు. ప్రస్తుతానికి, దేవునితోను మరియు యితరులోను విశ్వాసులకు గల సంబంధములలో ప్రేమ నడిపించాని అతడు భారముతో ఉన్నాడు. ఇక్కడ మరియు ఆ తరువాత అపొస్తలుడు కొరింథీలోని బలమైన మరియు బలహీనులైన క్రైస్తవుల వివాదాలకు సంబంధించిన సూచనలు ఎక్కడా యివ్వలేదు. కొరింథీలోని విశ్వాసుల

మధ్య వున్న ప్రాచుర్యము పొందిన అభిప్రాయాన్ని ఎదిరించుటమే అతని ఉద్ధేశము. దేవతలకు అంకితం చేయబడిన అన్య ఆచారాలలో వారు పాల్గొనుటను సమర్ధించే వారి జ్ఞానమును ప్రతిఘటించుయే పౌలు యొక్క ఉద్దేశం. అది అపొస్తలుడు ఒప్పుకోలేని ప్రవర్తన.

**[7]అయితే అందరియందు ఈ జ్ఞానము లేదు కొందరిదివరకు విగ్రహమును ఆరాధించినవారు. గనుక తాము భుజించు పదార్థములు విగ్రహమునకు బలి యియ్యబడినవని యెంచి భుజించుదురు ఇందువలన వారి మనస్సాక్షి బలహీనమైనదై అపవిత్రమగుచున్నది. [8]భోజనమునుబట్టి దేవుని యెదుట మనము మెప్పుపొందము; తినకపోయినందున మనకు తక్కువలేదు, తినినందున మనకు ఎక్కువలేదు.**

**వచనము 7. అయితే** తేడాను వివరించే ఒక బలమైన గ్రీకు సముచ్ఛయమును ἀλλά (*alla*) అనువాదం చేస్తు మరియు మరింత సాధారణంగా "కానీ" అని అనువదించబడింది. తన పునాదిని వేసికొని, అపొస్తలుడు తాను స్థాపించిన దానిపై కట్టడానికి సిద్ధపడినాడు.

గతములోని దేవుని సందేశమును పౌలుగాని, కొరింథీయులుగాని విబేధించలేదు. ప్రవక్తలలో గొప్పవారిలో ఒకడు అయిన యిర్మీయా అబద్ధ దేవుళ్ళు ఎంత నిస్సహాయులో సూచించాడు. కావున వాటి విగ్రహాలను పైనుండి తీసి మేకులతో దిగగొట్టుతారు అని చెప్పాడు. అవి దోసకాయ తోటలలో నిలబెట్టిన దిష్టిబొమ్మల్లాంటివి (యిర్మీ. 10:4, 5). ఇశ్రాయేలు దేవుని వలే కాక, అసహ్యకరమైన ఆ విగ్రహాలు, క్రైస్తవుల మీద లేదా అన్యుల మీద, ఎవరి మీదనైనా ఎలాంటి శాపము లేదా ఆశీర్వాదమును కురిపించలేవు (యెషయా 45:7; NRSV). ఏదిఏమైనప్పటికీ ఇదంతయు తెలిసికొనుట వలన సృష్టికర్త మరియు అందరికి ప్రభువైన దేవుని ఏకత్వమును గూర్చి వ్యక్తిగత మరియు బహిరంగ సాక్ష్యమును క్రైస్తవులు భరించాల్సిన అవసరమును తొలగించలేదు. గుర్తులతో కూడిన పనులు పాల్గొనుట యొక్క సారాంశమే. విగ్రహాల ఆలయంలో తినేవారు గ్రీకో-రోమన్ చిత్రాలకు చేసిన బాహ్య ఆరాధనను మానసిక నిర్బంధం రద్దు చేయలేదు.

క్రైస్తవ ప్రాబల్యమును బట్టి జ్ఞానము అన్యదేవతాచారాలలో పాల్గొనుటను సమర్ధించదు. ఒక వేళ అత్యున్నతమైన జ్ఞానమును పౌలు వారికి యిచ్చి ఉన్నా, మనుష్యులందరికి **ఈ జ్ఞానము లేదు** అనేది నిజము. ప్రతి వ్యక్తి తన పనులు యితరులపై ఎలా ప్రభావాన్ని చూపుతున్నాయో ఆలోచించాలి. "బలహీనులు" గా ఉండుటను గూర్చి పౌలు ఎవరి మీద ఆరోపణ చేయడం లేదు. విగ్రహాలయమందు నిర్వహించబడిన ఆచారాలలో క్రీస్తు నందున్న ఘనులైన సహోదరీ, సహోదరులు పాల్గొనడం చూచినపుడు విగ్రహారాధన ఇంకా ఆమోదయోగ్యమైనదే అని క్రీస్తును అంగీకరించిన కొందరు భావించుదురు అని ప్రజలు తెలుసుకోవాలని అపొస్తలుడు గుర్తించి చెప్పాడు. వారి ప్రభావము తోటి విశ్వాసులపై పడుతుందనేది మాత్రమే కాకుండ, అధిక సంఖ్యలోని అవిశ్వాస సమాజమునకు విగ్రహాలయమందు భోజనం వద్ద కూర్చుండు క్రైస్తవుల క్రైస్తవ్యమును గురించి ప్రకటించుదురు. దానిని చూచువారు క్రీస్తు

కూడ నగర జీవనములో కలిసిపోయిన మరియొక దైవత్వమని తలంచుదురు.

ఒక క్రైస్తవుడు ఒక బలహీనమైన సాక్ష్యము చూపినప్పుడు విగ్రహములకు బలియిచ్చినది తింటూ ఉండే ప్రజలు బాధపడుదురు. **వారి మనస్సాక్షి బలహీనమైనది** గనుక అది **అపవిత్రమవుతుంది.** పౌలు ఉపయోగించిన "మనస్సాక్షి" గందరగోళమైనది కాదు, అది మెల్లని చిన్నని అంతరంగ స్వరము కాదు. అది కొంత మంది ప్రవర్తనను సమ్మతించుటకు మరికొంతమంది ప్రవర్తనను ఖండించుటకు షరతులలో కూడినది కాదు. ఒకడు విగ్రహాలయమందు మాంసమును తినడం మరియొకడు చూసినపుడు అతని మనస్సాక్షి ఎలా "అపవిత్రమవుతుంది"? మనస్సాక్షి నొచ్చుకుంటుంది. కాని ఎలా అపవిత్రమవుతుంది?

పౌలు యొక్క సమకాలిన వారికి, మనస్సాక్షికి (συνείδησις, *suneidēsis*) ముఖ్యమైన సామాజిక పరిణామాలు ఉన్నాయి. ఆ పదము కేవలము "వారి తలంపులు ఒక దాని మీద ఒకటి తప్పుమోపుచు లేక తప్పులేదని"[12] వారి మనస్సులోకి తీసుకురావడం మాత్రం కాదు గాని ఇది *"వారి తలంపులు ఒక దానిమీద ఒకటి తప్పు మోపుచు లేక తప్పులేదని చెప్పుచుండగను"* (రోమా. 2:15 చూడుము), ధతమ అంతరంగిక గోచరముతో సమ్మతించే కుటుంబ సభ్యులను, పొరుగువారిని మరియు స్నేహితులను, సమాజమును కూడ సూచిస్తుంది. మనస్సాక్షి యితరులు సమ్మతి లేదా అసమ్మతిని కలిగివుంటుంది: "సామూహిక సంబంధిత సమాజములో, . . . సలహాలు, ఆచారాలు, కట్టడలు, పొగడ్తలు మరియు కలిసి జీవించే తోటి మానవుల పట్ల చీవాట్లు వంటివాటికి మనస్సాక్షి ప్రాతినిధ్యం వహిస్తుంది."[13]

దేవుని ఏకత్వమును అర్థం చేసుకోలేని విశ్వాసి ఒక క్రైస్తవుడు విగ్రహాలయములో భోజనం చేయుచుండగా చూచినపుడు, అన్యదేవుళ్ళ ఆరాధన ఉత్సవాల్లో తాను పాల్గొనవచ్చునని తనకు తాను ధైర్యపరుచు కుంటాడు. ఈ విధంగా విగ్రహాలయమందు భోజనము చేయడానికి తన జ్ఞానము సమ్మతిస్తుందని చెప్పకోసే క్రైస్తవుడు యితరుల మనస్సాక్షిని అపవిత్రపరుస్తున్నాడు.

**వచనము 8.** ఎలాగైతేనేమి, **భోజనమును బట్టి దేవుని యెదుట మనము మెప్పు** పొందలేము అని పౌలు చెబుతున్నాడు. "భోజనము" (βρῶμα, *brōma*) నకు పౌలు ఎంచుకున్న పదము సామాన్యమైనది. దానికి ఎలాంటి ప్రత్యేకత అనగా పవిత్ర మాంసమును లేక మామూలు మాంసము అని చెప్పబడలేదు. విశ్వాసి తినే ఆహారము భక్తి జీవనంలో స్వల్ప ప్రయోజనమనిపిస్తుందని అపొస్తలుడు అంగీకరించాడు. **తినకపోయి నందున మనకు తక్కువ కాలేదు. తినినందున మనకు ఎక్కువ కాలేదు.** గ్రీకు రోమన్ నగరాలలో ప్రత్యేక సందర్భాలలో మాంసమును తినడం కేటాయించినందున విగ్రహాలయాలకు వెళ్ళనివారు ఏ మాంసమును తినుటనైనా తిరస్కరించుదురు. ప్రత్యేక కాలములలోనే మాంసము అందుబాటులో ఉంటుందని గ్రీకు-రోమను ప్రపంచము నుండి Jerome Murphy-O'Connor అధారమును చూపించాడు:

> అన్యదేవుడి గొప్ప పండుగలలో మాత్రమే కొరింథీలో (మరికొన్నిచోట్ల) మాంసము చౌకగా సంతలో ఒకే ఒక్క సమయములో దొరుకుతుంది. చాలా తక్కువ కాలంలో

చాలా బలులుంటాయి. బలులర్పించిన వారు గాని యాజకులు గాని ఆ మాంసమంతటిని తినలేరు.[14]

సామాజిక ప్రత్యేక సందర్భాలను, పండుగలను లేదా క్రైస్తవులు భోజనాలు పంచుకొను వంటివి తీసివేయాలన్నది పౌలు అభిలాష కాదు. అదే సమయంలో విగ్రహాలయమందు భోజనమును తృణీకరించడము స్వయం త్యాగాన్ని అణచు కోవడం కాదని పౌలు వారికి జ్ఞాపకము చేసాడు. అట్టి మాంసమును తినడాన్ని మానుకోవడం ఆత్మీయ మేలును మాత్రమే యిస్తుంది. విగ్రహాలయాల్లో భోజనం చేసే ఆచారాన్ని వదులు కోవడం ద్వారా ఎదురయ్యే ఎలాంటి సాంఘిక ఆర్థిక పరిణామాలనైనా ఆ క్రైస్తవులు అంగీకరించవలసి ఉంటుంది.

వివాహం మరియు నైతికత గురించిన ప్రశ్నలు ఈ విధంగా మాంసం తినడం అనే ప్రశ్నకు సమానం. లైంగిక వ్యక్తికరణ లేదా మాంసము తినుట అనేవి వాటంతట అవే తప్పేమి కాదు. ఈ పనులు జరిగిన పరిస్థితులు తప్పా లేదా మంచివా అనేది నిశ్చయంగా నిర్ణయిస్తాయి (ప్రకటన 2:14 చూడుము). జాగ్రత్తగా చదవడం ద్వారా బలహీన మరియు బలమైన క్రైస్తవులు మధ్యగల వివాదమును పౌలు పరిష్కరించడం లేదని స్పష్టమవుతుంది. బదులుగా విగ్రహారాధనగా మాత్రమే కన్పించే ఆచారాలలో పాలు పొందుటకు తమ జ్ఞానమును అవకాశముగా తీసుకోసే వారిని మరియు అది తప్పకాదని భావించే వారిని ఎదుర్కొంటున్నాడు.

## నిర్ణయము అభ్యంతరముగా ఉండకూడదు (8:9-13)

**[9]అయినను మీకు కలిగియున్న యీ స్వాతంత్ర్యమువలన బలహీనులకు అభ్యంతరము కలుగకుండ చూచుకొనుడి. [10]ఏలయనగా జ్ఞానముగల నీవు విగ్రహాలయమందు భోజనపంక్తిని కూర్చుండగా ఒకడు చూచినయెడల, బలహీనమైన మన స్సాక్షిగల అతడు విగ్రహములకు బలి యియ్యబడిన పదార్థములను తినుటకు ధైర్యము తెచ్చుకొనును గదా? [11]అందువలన ఎవనికొరకు క్రీస్తు చనిపోయెనో ఆ బలహీనుడైన ఆ నీ సహోదరుడు నీ జ్ఞానమునుబట్టి నశించును. [12]ఈలాగు సహోదరులకు విరోధముగా పాపము చేయుట వలనను, వారి బలహీనమైన మనస్సాక్షిని నొప్పించుట వలనను, మీరు క్రీస్తునకు విరోధముగా పాపము చేయు వారగుచున్నారు. [13]కాబట్టి భోజనపదార్థమువలన నా సహోదరునికి అభ్యంతరము కలిగినయెడల, నా సహోదరునికి అభ్యంతరము కలుగజేయకుండుటకై నేనెన్నటికిని మాంసము తినను.**

**వచనము 9.** అపొస్తలుడు ప్రేరేపించబడినవాడై 8:8లో ఒక చట్టబద్ధమైన పాయింట్ను అంగీకరించాడు. అతను తన పాఠకులు ప్రశ్న యొక్క ఇతర ముఖ్యమైన అంశాలను పరిగణలోకి తీసుకొనుటలో విఫలమయ్యారని చెప్పుచున్నాడు. భోజనము విశ్వాసులకు దేవుని దగ్గర మెప్పు కలిగించదనేది సత్యము. ఒక విధంగా లేదా మరియొక విధంగాను కలిగించదు. తినుట లేదా తినక పోవుట భక్తిని ప్రభావితం చేయదు, గానీ స్వాతంత్ర్యము లేదా **అధికారము** (ἐξουσία, *exousia*) కోసం చేసే విజ్ఞప్తి

యితరుల పట్ల ప్రేమను విడిచిపెట్టుటకు దారితీయకూడదు (8:1). **స్వాతంత్ర్యమును** ఉపయోగించుకొనునప్పుడు **బలహీనలకు అభ్యంతరము** కలుగుతుంది. తనకు అత్యున్నత జ్ఞానము లేదన్న విషయాన్ని ఒకడు తప్పక గ్రహించాలి. ఏ క్రైస్తవుడైనా ఆ పని చేయుటకు తనకు అధికారము గలదని స్థిరపరుచుకొనుట ద్వారా తాను చేయు పనిని సమర్థించుకొనవచ్చు. ప్రత్యేకించి, అది విశ్వాసమును బలహీన పరచినపుడు మరియు విశ్వాసుల ఐక్యతను తక్కువ చేసినపుడు ప్రేమతో సమస్య వుంటుంది.

**వచనము 10.** విగ్రహాలు నిష్ప్రయోజనం అనే తమకున్న జ్ఞానమును కొరింథీ క్రైస్తవులు నొక్కిచెప్పినప్పుడు వారిని విగ్రహారాధన నుండి వేరుచేస్తుందని, విగ్రహారాధనను వారు సంకుచిత భావంలో అర్థం చేసుకున్నారని పౌలు చెప్పాడు. వారి వాదనలు సిద్ధాంత విలువలు కలిగియున్నప్పటికి, వారి ఆచరణ బలహీన సహోదరులను, సహోదరీలను విగ్రహారాధనకు ప్రోత్సహిస్తుంది. క్రీస్తును రక్షునిగా అంగీకరించి బాప్తిస్మము ద్వారా విధేయత చూపిన కొందరు ఇంకా మారుమనస్సుతో పోరాడుచునే యున్నారు: వారు జీవముగల దేవుని ఆరాధన నుండి విగ్రహారాధనను వేరు చేసే రేఖకు సమీపంగానే యున్నారు. అన్యదేవుళ్ళు మరియు ఆత్మలు లోకములో పని చేస్తున్నాయి అనే నమ్మకమును జయించుట అంత సులభమేమి కాదు. క్రీస్తును వెంబడించుటవలన లోక పోరాటమును నుండి స్వేచ్ఛ కలుగుతుందని అపొస్తలుడు వాగ్దానము చేయలేదు. ఒక తోటి క్రైస్తవుడు **విగ్రహాలయమందు భోజనము చేయుట** చూసినప్పుడు దేవుని పరిశుద్ధత మరియు సార్వభౌమత్వమును గూర్చి రాజీపడటానకి ఒక **బలహీన** సహోదరుడు ధైర్యము తెచ్చుకుంటాడు. జ్ఞానము గలవారమని చెప్పుకునేవారు బలహీన సహోదరుని తప్పు దారి పట్టించుట ద్వారా వారు నమ్మిన దాని విషయములో రాజీపడినట్లు చేయుట వలన వారి మనస్సాక్షిని అపవిత్రపరుస్తున్నారు. వారి జ్ఞానం వెనుక దాచిపెట్టిన వారి ప్రవర్తన, విగ్రహపూరిత విందులలో పాల్గొనడానికి ఇతరులను **బలపర్చింది** (οἰκοδομηθήσεται, *oikodomēthēsetai*). ఈ క్రియా పదతో, భవిష్యత్ కర్మణ్యర్థకం, పౌలు చెప్పిన మాట యొక్క అర్థమేమనగా, "అది **విగ్రహాలకు అర్పించినది తినునట్లుగా** బలహీన సహోదరుని [మనస్సాక్షిని] బలపరుస్తుంది."

**వచనము 11.** నిత్యత్వమును గూర్చిన ఆలోచనలు ఎన్నడు పౌలు మనస్సు నుండి తొలగిపోలేదు. దేవుని తీర్పుకు గురయ్యే లోకసంబంధమైన విషయాలనుండి ఎక్కువగా తన దృష్టిని మరల్చుకొనేవాడు. ఎందుకంటే "దేహముతో జరిగించిన వాటి ఫలమును ప్రతివాడును పొందును" (2 కొరింథీ. 5:10). 1 కొరింథీ. 8:1 ప్రకారము తీర్పు దినమున విగ్రహాలయమందు మాంసము తినునట్లు తన్నుతాను సమర్థించుకొనుటకు యితరుల జ్ఞానమునందు నమ్మకముంచిన వేషధారియైన బలహీన క్రైస్తవుడు **నశిస్తాడు.** ఉపవాక్యంలో మొదట "నశిస్తాడు" (ἀπόλλυται, *apollutai*) అనే క్రియను ఉంచుట ద్వారా సహోదరుని యొక్క నాశనమును అపొస్తలుడు నొక్కి చెప్పాడు. ఎవరి నిమిత్తం **క్రీస్తు చనిపోయాడో ఆ సహోదరుని గురించి** కూడ అతడు చెప్పచున్నాడు. **మీ** (σός, *sos*) అనే స్వాధీనతా సర్వనామం బలమైనది. విగ్రహారాధనను సమర్థించుకొనే తమ వాదనల గూర్చిన ప్రశ్నల విషయెంలో దేని కొరకు క్రీస్తు మరణించినాడో ఆ ఉద్దేశమును తిరస్కరించుటకు మీ **జ్ఞానము** అనుమతించుటకు యిష్టపడుచున్నారా?

మీ హక్కుల కోసం పట్టుబట్టడమే మీకు చాలా ఎక్కువా? హక్కుల సమర్థన ఇదేనా? మీ సహోదరుల నాశనం అంత అల్పమైనదా? క్రీస్తు శరీర క్షేమాభివృద్ధికంటె తన స్వంత ఆసక్తులను ఉంచుటకు సాహసిస్తాడా అంటూ పౌలు మాట్లాడుచున్నాడు.

**వచనము 12.** దేవునితో క్రైస్తవునికి సంబంధము క్రీస్తు శరీరములోని యితర సభ్యుల సంబంధాలతో బంధించబడి వుందని పౌలు చూపుతున్నాడు. దేవుని ప్రజల సమాజము సంఘమునకు సమానం (కొలొస్స. 1:24) మార్పు నూతన జీవన శైలి ఫలితాన్నివ్వాలి. **సహోదరులకు విరోధముగా పాపము చేయుట వలనను, వారి బలహీనమైన మనస్సాక్షిని నొప్పించుట వలనను, మీరు క్రీస్తుకు విరోధముగా పాపము చేయడమని పౌలు** చెప్పాడు.

అపొస్తలుడు దమస్కు మార్గములోని తన అనుభవాన్ని గుర్తుచేసుకున్నాడు. “ప్రభువు యొక్క శిష్యులను బెదిరించుటయును హత్యచేయుటయును తనకు ప్రాణాధారమైనట్టు” (అపొ. 9:1) అతడు భావించినాడు. ప్రభువు అతనికి ప్రత్యక్షమై “సౌలా, సౌలా నీవేల నన్ను హింసించుచున్నావు” అని అడిగాడు (అపొ. 9:4). సహోదరుని మనస్సాక్షిని గాయపరచడం లేదా అతనికి “విరోధముగా పాపము చేయడం” క్రీస్తుకు విరోధముగా పాపము చేయడమే. శరీరమును కట్టునది ఏదైనా క్రీస్తును ఘనపరుస్తుంది. వ్యతిరిక్తం కూడా సత్యమే.

**వచనము 13.** “నేనును నా ఇంటివారును యెహోవాను సేవించెదము” (యెహో. 24:15) అని చెప్పిన యెహోషువా స్ఫూర్తితో, **కాబట్టి భోజన పదార్థమువలన నా సహోదరునికి అభ్యంతరము కలిగినయెడల, నా సహోదరునికి అభ్యంతరము కలుగజేయకుండుటకై నేనెన్నటికిని మాంసము తినను** అని పౌలు ప్రకటించాడు. అత్యున్నత జ్ఞానం హక్కులను సమర్థించి నప్పటికి, తన హక్కులను దృడపరచుట కొనుటకంటె సహోదరునికి అభ్యంతరము కలుగజేయకుండ ఉండాలనేది అపొస్తలునికి చాలా ప్రాముఖ్యము. తన మాదిరిని అందరు అనుసరించాలని అతడు ఉద్దేశించినాడు. పౌలు వ్యక్తిగతంగా ఒక అపొస్తలునిగా, బోధకునిగా ఉండాలనుకున్నాడు. ఆత్మీయ శిక్షకుని బాధ్యతను అంగీకరించాడు. అదే సమయంలో ప్రతి క్రైస్తవుడు, ఆమె లేదా అతడు, ఎలా జీవించాలనే దాని గురించి తన స్వంత మనసును సిద్ధము చేసుకోవలసి ఉందని అతను గుర్తించాడు.

అపొస్తలుని ధైర్యమైన దృక్పథమును క్రింద చెప్పిన ఆధారవాక్యం యొక్క సందర్భముతో గ్రహించాలి. విగ్రహాలయమందు మాంసమును తినుట విగ్రహారాధన. అది పాపము, ఒక బలహీన సహోదరుడు చూసిన చూడకపోయిన అది పాపమే. కొరింథులోని కొందరు ఈ విషయముపై వత్తిడి తెచ్చారు. విగ్రహాలయమందు మాంసమును తినుట మానాలి అనే వాదన అనవసరమైనది అన్నట్లు కన్పిస్తుంది. ఆ తరువాత విగ్రహములో ఏమి లేదు అని వారికి తెలుసు. విగ్రహాల నుండి మానసికంగా దూరంగా ఉండుట విగ్రహారాధనను మరల నిర్వచించదు అని పౌలు బదులిచ్చినాడు. తనకు ముందున్న ప్రవక్తలవలే, అపొస్తలుడు, విగ్రహారాధన విషయంలో ఎలాంటి రాజీని అనుమతించ నిరాకరించాడు.

తమ హక్కులను నొక్కి చెప్పడంలో కఠినముగా నున్న వారితో పౌలు తన రెండవ

అభిప్రాయాన్ని చెప్పాడు. తమకు జ్ఞానమున్నదని చెప్పుకుంటూ విగ్రహాలయాలలో మాంసము తింటే జ్ఞానములో తమకంటె బలహీనులైన వారిని తమ కంటె ఎక్కువ విగ్రహారాధికులుగా చేయుచున్నారు. విగ్రహాలకు ప్రతిష్టించి అర్పించే మాంసమును తినే విందులలో తమ బలహీన సహోదరుల నిమిత్తం భుజించకుండా దాటి పోవాలి. ఆ బలహీనుని కోసమే క్రీస్తు మరణించాడు.

క్రీస్తు సంఘములో అనుదిన జీవితమునకు అతని సందేశమును అన్వయించుకొనాలని మనము నిర్ణయించుకున్నపుడు పౌలు చెప్పిన రెండు-పక్కల విధానమును గుర్తు చేసుకొనుట ప్రాముఖ్యము. శరీరము యొక్క నైతిక ప్రవర్తనను సంఘములోని బలహీన సభ్యులు నిర్దేశింసాలని పౌలు చెప్పలేదు. బదులుగా బలమైన క్రైస్తవులు బలహీనుల మనస్సాక్షిని పరిగణలోనికి తీసుకోవాలని బలముగా చెప్పాడు.

# అన్వయము

## క్రైస్తవులకు సవాలు

కొరింథులోని క్రైస్తవులు విగ్రహాలయమందలి భోజనంలో పాలు పొందాలనుకుంటారు ఎందుకనగా వారి ఉద్దేశము అన్యదేవుడిని పూజించుటకు కాదు. విగ్రహాలను పూజించే తమ స్నేహితులతో కలిసి సహవాసముగా భోజనం చేయాలనేది వారి ఆశ. పౌలు వారి వాదనను అర్థము చేసుకున్నాడు. వ్యాపారస్తులు కూడా విగ్రహాలయమందు విగ్రహాల కర్పించబడిన బలిగా అర్పించిన వాటి మాంసమును సామాజిక మరియు ఆర్థిక ప్రయోజనాల కొరకు భుజిస్తుండేవారు. ఇది కూడా బలమైన సంగతే. ఏది ఏమైనప్పటికి, దేవుని యొక్క పితృత్వము మరియు యేసు యొక్క ప్రభువు తత్త్వమును అంగీకారించుటలో సామాజిక మరియు ఆర్థిక వ్యయాలు సహజమే. క్రీస్తులో ఉండుట కొరకు మనస్సాక్షి నిమిత్తము లోకము నుండి వేరైపోవాలి. సాంఘీక ఆర్థిక వినాశనాలు చోటుచేసుకున్నప్పటికి విశ్వాసులు స్థిరంగా నిలిసియుండాలి. దేవుని పట్ల యథార్థముగా ఉండే క్రైస్తవ ప్రయత్నాన్ని భక్తిహీనులు ఎల్లప్పుడూ కష్టతరం చేశారు. క్రైస్తవులు దానిని ఆశించాల్సిందే. ఈ సహోదరుల మధ్య గొడవలకు కేంద్రం ఈ విగ్రహారాధనయే. క్రీస్తును అంగీకరించిన వారికి ఎలాంటి ఆచరణ అయిన సహింపనలవికానిదే (10:19-21 చూడుము).

## అవినాశనియమైన విగ్రహారాధన

నేడు మన ప్రపంచంలో వున్న మత విషయాలు రెండువేల సంవత్సరాల క్రితం కొరింథులలోనివాటి కంటే బిన్నమైనవి. సమకాలిన క్రైస్తవులు విగ్రహారాధనకు సంబంధించిన పౌలు హెచ్చరికలను అసంగతమైనవని పెడచెవిన బెట్టుటకు ఉత్సాహం చూపవచ్చును. ఒక వేళ మనలో కొందరు సమాజ వత్తిడిలో దేవునికి అర్పింపించిన ఆహారము తినుటకు దేవాలయములో కూర్చుండవచ్చును. ఏదిఏమైనప్పటికి,

మనము పూర్తిగా ఆలోచించినంతగా విగ్రహారాధనను తిరస్కరించలేదని సన్నిహిత పరిశీలన వెల్లడిస్తుంది.

విగ్రహారాధన అనేక రూపాలుగా ఇంకా కొనసాగుతుంది. జ్యోతిష్కులు మనోశాస్త్రజ్ఞులు, మరియు యితరులు మాంత్రిక విద్యలతో పని చేస్తూంటాము అని చెప్పకుంటు వుంటారు. హస్త సాముద్రికము చిలక సాచిలక జోష్యము చదివేవారు, సూచనలు ప్రకటనలుగా ఉపయోగించు కుంటారు. చిన్నపట్టణాలలో కూడ దిన పత్రికలలో జాతకం వ్రాస్తారు. ఆ విధంగా కొందరు ఈ జాతకాలు చెప్పే దానిని వ్యాపారముగా తీసుకుంటారు. అలాంటివి భూమ్యకాశములకు సృష్టికర్త అయిన ఏకైక దేవుని ఆరాధనకు పోటి కాజాలవు (ద్వితీ. 18:10, 11).

అలాంటివన్ని కీడు చేయలేని సరదా పనులని వాటిని చెప్పుకునే వాదనను పౌలు తృణీకరించాడు. విగ్రహారాధన వ్యాపారానికి మంచిదని కొరింథీయులు వాదించినపుడు అతడు తృణీకరించినట్లుగా వీటిని కూడ తృణీకరించాడు. భవిష్యత్ దేవుని చేతిలో ఉన్నదా లేదా నక్షత్రాలు మరియు హస్త సాముద్రిక మీద ఆధారపడి ఉన్నాదా. భవిష్యత్ రెండింటిలోను లేదు. దేవుడు తన మహిమను లేదా సార్వభౌమాధికారాన్ని నక్షత్రాలు హస్త సాముద్రీకాలు మరియు మంత్రాలతో పంచుకొనడు. విగ్రహారాధన అంతము కాలేదు. ఒకడు ఖగోళ శాస్త్రమును విచారించ కూడదనుకునేవారు లేదా హస్త సాముద్రికమును హాని లేని సరదాగా భావించినవారు అడగవలసినది యిది, “అలాంటివి ఎవరికైనా హానీ చేయని పద్దతులేనా? బలహీన సహోదరుడు పాపము చేయునట్లు ఈ ప్రవర్తన ప్రభావితం చేస్తుందా?” మన పనులు తమంతట అవే సరిగా ఉండుట మాత్రమే కాదు పౌలు శ్రద్ధ చూపేది. ఇతరుల చేత కూడ సరియైనవిగా గుర్తించబడాలని అతని కోరిక. ఆ యితరులు శ్రద్ధగా మంచి చేయ ప్రయత్నిస్తూ మనలను గమనిస్తూ ఉంటారు.

మొత్తముగా విగ్రహారాధనతో పాటు, క్రైస్తవులు తమ విషయాలు మరియు ఆసక్తియే ప్రధానముగా ఎంచి దేవునికి ప్రాధాన్యత యివ్వకపోవడంతో విశ్వాస విషయంలో రాజీపడవచ్చును. నిజమైన అర్థములో, చెప్పాలంటే మన జీవతంలో ఏది ముందుంటుందో, దేవుని మహిమ కంటె దేనికి ప్రాధాన్యత యిస్తామో అదే విగ్రహము. “విగ్రహారాధన యైన ధనపేక్షను చంపివేయుడి” (కొలొస్స. 3:5) అని పౌలు హెచ్చరించుటకు వెనుకాడలేదు. ఈ విషయాన్ని ఇంకా విడమరచి చెప్పాలంటే, కుటుంబము, ఆస్తి, కీర్తి, నైపుణ్యతలు, క్రీడా బృందములు, సాహసాలు లేదా మరియొకటి ఏదైనా కావచ్చును. వీటన్నింటిని విగ్రహములుగా పెట్టుకొనుచున్నాము. దేవుడు మరియు ఆయన మహిమ ఎదుట దేనిని ఉంచిన అది తప్పే అవుతుంది. కాని దానికి మించి ఒకని మాదిరి మరియొకని ప్రభావితం చేస్తుంది. ఒకడు తన జీవితాన్ని ప్రేమించుకొనే విషయంలో సరియైన అవగాహన కలిగియున్నానని నమ్మినప్పటికి, ఎవరి ఆత్మీయ వివేచన తన స్వంత దానికంటె బలహీనంగా ఉంటుందో ఆ వ్యక్తిని ఇతని ప్రవర్తన తప్పుదారిపట్టించ వచ్చును.

సూచనలు

[1]Everett Ferguson, *Backgrounds of Early Christianity* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987), 110. [2]C. L. Thompson అన్యదేవతాలయములలో గల భోజన సదుపాయాల యొక్క పురాతన వస్తువుల పరిశోధన ఆధారమును గూర్చి చర్చించినాడు. (C. L. Thompson, "Corinth," in *The Interpreter's Dictionary of the Bible,* Supplementary Volume, ed. Keith Crim [Nashville: Abingdon Press, 1962], 180.) [3]ఈ జ్ఞానము ఆ తరువాత కాలములో సంఘాలను బాధించిన (ఉదా. 1 తిమోతి 6:20; 2 యోహాను 7 చూడు) జ్ఞాన తత్త్వవ (Gnostic Doctrines) సిద్ధాంతముతో సంబంధిము కలిగివుంది. జ్ఞాన తత్త్వవ వాదం అనగా ఆది సంఘములోని కొన్ని ఆలోచనలను దత్తతు తీసుకొన్న విభిన్న మతాల మరియు తాత్త్విక నమ్మకాల మిశ్రమము. ఇది ద్వైత విక్షణము ఉనికి యొక్క వేదాంత విభజన కలిగివుంటుంది. జ్ఞాన తత్త్వవ వాదుల భావన ప్రకారము మానవ దేహముతో కలిపి పదార్థ సంబంధమైనది. చెడులో పాలుపంచుకుంటుంది. ఆత్మీయమైనది మంచిదిగా ఉంటుంది. ఎందుకనగా పదార్థ వస్తువులు చెడ్డవిగా పరిగణించబడేవి. యేసు నిజంగా శరీరంలో జీవించినాడు అనే విషయాన్ని జ్ఞాన తత్త్వవ వాదులు కాదంటారు. ఆయన కేవలము భౌతికవాడైనట్లుగా కన్పించాడు అని వారందురు. ఈ సిద్ధాంతాన్ని ఒడొసెటిజమ్ఁ అని పిలుస్తారు. ఇది ఒకన్పించునట్లుఁ అనే అర్థ మిచ్చు గ్రీకు పదము నుండి వచ్చింది. [4]David E. Garland, *1 Corinthians*, Baker Exegetical Commentary on the New Testament (Grand Rapids, Mich.: Baker Academic, 2003), 355. [5]William Cowper, "Winter Walk at Noon," in *The Poems of William Cowper*, vol. 2 (Chiswick: C. Whittingham, 1817), 139. [6]మనస్తత్త్వము శాస్త్రమునకు సంబంధించి ఈ ప్రకటనను Herbert Feigl, *American Psychologist* 14 (March 1959): 115–28లో చేయబడింది. [7]10:28లో చెప్పబడిన తదుపరి మాటలు. NASB "విగ్రహాలకు అర్పించిన బలులు గురించిన" అని అనువాదం చేసినప్పటికీ ఒక అన్య దేవుని యొక్క భక్తునికి ఆ రెండు గ్రీకు పదాలు రెండు విభిన్నమైన సంబంధాలను కలిగియుండవచ్చు. [8]Josephus *Against Apion* 2.23 [191]. [9]*Enuma Elish,* an Akkadian work also called "The Creation Epic," is included in James B. Pritchard, ed. *Ancient Near Eastern Texts Relating to the Old Testament*, 3rd ed. (Princeton: Princeton University Press, 1969), 60–99. [10]వివిధ రచయితలు వివిధ సందార్భాలలో స్త్రీ జ్ఞానము యొక్క రూపమును కనుగొన్నారు. విలాపవాక్యములో వీధులలో అరిచేదిగా కనబడుతుంది (1:15, 16). అపొక్రిపలో జ్ఞానక్రియలో తన పిల్లలకు బోధించే స్త్రీగా జ్ఞానము చిత్రంచబడింది. సర్వోన్నతుని నోటిలో నుండి నేను వచ్చాను మంచువలె భూమిని కప్పివేసాను అని జ్ఞానము చెప్పుచున్నది (Sirach 24:3; NAB); నిశ్చయముగా భూమ్యంతముల వరకు ఆమె చేరుతుంది. (భూమి యొక్క లేదా ఆకాశము యొక్క) సమస్తమును చక్కగా పరిపాలిస్తుంది జ్ఞానము. (Wisdom 8:1; NAB.)

[11]కొందరు విగ్రహాలు నిజంగా ఉన్నాయని నమ్మడానికి అలవాటు పడినారు. అందువలన విగ్రహాలకు అర్పించబడినపుడు ఆహారమును భుజించుట నిజమైన దేవుళ్ళను ఆరాధించడమే అవుతుందని వారు తలంచుదురు, వారి బలహీనమైన మనస్సాక్షి అపవిత్రమవుతుంది. [12]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature*, 3rd ed., rev. and ed. Frederick William Danker (Chicago: University of Chicago Press, 2000), 967. [13]Bruce J. Malina and Jerome H. Neyrey, *Portraits of Paul: An Archaeology of Ancient Personality* (Louisville: Westminster John Knox Press, 1996), 184. [14]Jerome Murphy-O'Connor, *St. Paul's Corinth: Texts and Archaeology*, 3rd rev. and exp. ed. (Collegeville, Minn.: Liturgical Press, 2002), 186.